విస్తారా విమానంలో సాంకేతికలోపం

- 20 నిమిషాలు గాల్లోనే చక్కర్లు కొట్టిన పైలట్
- మరో విమానంలో ప్రయాణికుల తరలింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం టేకాఫ్ అయిన UK-880 విస్తారా విమానంలో టెక్నికల్ సమస్య తలెత్తింది. దీంతో పైలట్ 20 నిమిషాలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టాడు. సాంకేతికలోపంతో అప్రమత్తమైన పైలట్ తిరిగి శంషాబాద్‌లోనే విమానాన్ని ల్యాండ్ చేశాడు. ఫ్లైట్‌లో 180 మంది ప్రయాణికులు ఉన్నారని, మెయింటనెన్స్ కారణంగానే అత్యవసర ల్యాండ్ అయినట్టు విస్తారా యాజమాన్యం ప్రకటించింది. ప్రయాణికులను వేరే ఫ్లైట్‌లో ఢిల్లీకి తరలించారు.

ఉత్కంఠ రేకెత్తించిన ఎయిర్ ఇండియా

తిరుచ్చిలో సురక్షిత ల్యాండింగ్

చెన్నై, అక్టోబర్ 11: తమిళనాడులోని తిరుచ్చిలో ఓ ఎయిర్ ఇండియా విమానం ఉత్కంఠకు గురి చేసింది. తిరుచ్చి నుంచి షార్జాకు వెళ్లేందుకు 141 మంది ప్రయాణికులతో శుక్రవారం సాయంత్రం 5.45కు బయలుదేరిన బోయింగ్ 737 విమానంలో కొద్దిసేపటికే హైడ్రాలిక్ వ్యవస్థలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో విమానాన్ని తిరిగి తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవచ్చునని భావించి ఇంధనం ఖాళీ కోసం విమానాన్ని రెండు గంటలపాటు గాలిలో చక్కర్లు కొట్టించారు. తర్వాత బెల్లీ ల్యాండింగ్ చేయించాలని నిర్ణయించగా ల్యాండింగ్ గేర్ పనిచేయడంతో రాత్రి 8.15 గంటలకు విమానం సురక్షితంగా తిరుచ్చి ఎయిర్‌పోర్ట్‌లోనే ల్యాండ్ అయ్యింది.

సోయా రైతుకు సర్కారు టోపీ!

- కేంద్రం కోటాలో కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిర్ణయం
- ఉత్పత్తి అంచనా 2.60 లక్షల టన్నులు..
- కొనుగోలుకు 56వేల టన్నులే అనుమతి
- మిగిలిన పంటపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మ్యానిఫెస్టోలో ప్రకటించిన బోనస్ కూడా బోగస్సే
- పైగా పంట కొనుగోలుకు క్యాప్ నిబంధనలు
- ప్రభుత్వ నిర్ణయంపై సోయారైతుల ఆగ్రహం

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చిన సోయాబీన్

హైదరాబాద్/ఆదిలాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): మార్కెట్లో సోయాబీన్ ధర భారీగా పడిపోయింది. మద్దతు ధర క్వింటాలుకు రూ. 4892 ఉండగా మార్కెట్లో కేవలం రూ. 3500 నుంచి రూ. 4వేల లోపే ధర పలుకుతున్నది. ఎన్నికల సమయంలో పంట మద్దతు ధరకు అదనంగా రూ.450 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బోనస్ సంగతి దేవుడెరుగు కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కూడా వెనకంజ వేస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కేంద్రం కోటాలోనే కొనుగోళ్లు...

సోయాబీన్ ధరలు పడిపోవడంతో పంట కొనుగోలుకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర నిబంధనల ప్రకారం మొత్తం ఉత్పత్తిలో 25శాతం అనగా 56,550 టన్నుల సోయాబీన్ కొనుగోలుకు ఆదేశించింది. పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ మొత్తం 37 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం అధికారులు 13 కేంద్రాలు ప్రారంభించి 50 టన్నుల సోయాబీన్ కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 4 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంట సాగు కాగా 2.60 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం 56వేల టన్నులు మాత్రమే కొనుగోలుకు ఆదేశించింది. అంటే మిగిలిన 2.04 లక్షల టన్నుల పంటను ఎవరు కొనుగోలు చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. వాస్తవానికి మిగిలిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

బోనస్ హామీ... బోగసేనా ?

ఎన్నికలకు ముందు సోయాబీన్ పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. నిరుడు మద్దతు ధర రూ. 3950 ఉండగా కాంగ్రెస్ పార్టీ రూ. 4400(రూ. 450 లేదా 11 శాతం బోనస్) లకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ప్రస్తుతం సోయాబీన్ మద్దతు ధర రూ. 4892గా ఉండగా అదనంగా రూ. 450 బోనస్ కలిపి రూ. 5342కు కొనుగోలు చేయాలి. ఒకవేళ శాతం ప్రకారం లెక్కిస్తే రూ. 5430 ధరకు కొనుగోలు చేయాలి. కానీ ప్రభుత్వం ఏ ధరకూ కొనుగోలు చేయడం లేదు. అంతేగాక అసలే ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులపై ప్రభుత్వం పిడుగు వేసింది. ఎకరాకు 6.52 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ క్యాప్ నిబంధనపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి కోతలు, క్యాప్ పెట్టకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.22 వేలు నష్టం..

నేను ఆరెకరాల్లో సోయా సాగు చేశా. ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా వచ్చింది. ఆరెకరాల్లో 65 క్వింటాళ్ల పంట తీశా. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు సోయాను అమ్మకానికి తీసుకొచ్చా. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరాకు ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని కొనుగోలు కేంద్రం సిబ్బంది అంటున్నారు. ఈ లెక్కన నేను 40 క్వింటాళ్ల పంటను మాత్రమే విక్రయించే అవకాశం ఉంది. మిగిలిన ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారులకు అమ్మాలి. సర్కారు నిర్ణయంతో రూ.22 వేలు నష్టపోవాల్సి వస్తున్నది.

- రాము, ఖోడద్, తలమడుగు

15 క్వింటాళ్లు మిగులుతుంది

నాలుగెకరాల్లో సోయా వేశా. 40 క్వింటాళ్ల పంటను ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చా. ఇక్కడ ఎకరానికి ఆరున్నర క్వింటాళ్లు మాత్ర మే కొంటామని అంటున్నారు. ఈ లెక్కన ఇంకా 15 క్వింటాళ్లు మిగులుతుంది. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే రూ.14 వేల నష్టం వస్తుంది. మార్కెటింగ్ సిబ్బంది 13 శాతం తేమ ఉన్నా పంటను తీసుకోవడం లేదు.

- తిరుమలేశ్, తంతోలి, ఆదిలాబాద్ రూరల్ మండలం

చిట్యాల వద్ద మంటల్లో దగ్ధమవుతున్న లారీ

బ్రిడ్జిని ఢీకొట్టిన లారీ.. పేలిన డీజిల్ ట్యాంకు

- మంటలు చెలరేగి దగ్ధం
- జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

చిట్యాల, అక్టోబర్ 11 : సిమెంటు లారీ బ్రిడ్జిని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం ఉదయం నల్లగొండ జిల్లా చిట్యాలలో 65వ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వైపు నుంచి సిమెంటు లోడ్ లారీ హైదరాబాద్ వైపు వెళ్తున్నది. ఆ లారీ చిట్యాలలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని దాటిన తర్వాత ఉన్న బ్రిడ్జిని ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డీజిల్ ట్యాంకు బ్రిడ్జికి తగిలి పేలిపోవటంతో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రోడ్డుపై లారీ దగ్ధం కావడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాంతో పోలీసులు ట్రాఫిక్‌ను ఒకే వైపు మళ్లించి, దగ్ధమైన లారీని అడ్డు తొలగించారు. ఈ ఘటనపై ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు.

వీఎన్ఈఎస్ లైసెన్స్ రద్దు

యాజమాన్యం సందేశాలకు స్పందించొద్దు : మహబూబ్ కాలేజ్

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): వెంకట్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ (వీఎన్ఈఎస్) లైసెన్సును రద్దు చేసినట్టు మహబూబ్ కాలేజ్(మల్టీ పర్పస్ హైయర్ సెకండరీ స్కూల్ సొసైటీ) శుక్రవారం ప్రకటనలో వెల్లడించింది. స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్‌వీఐటీ), స్వామి వివేకానంద పీజీ కాలేజ్(ఎస్‌వీపీజీ), బాల్టన్ స్కూల్ వంటి విద్యాసంస్థలు ఇప్పటివరకు వీఎన్ఈఎస్ ఆధ్వర్యంలో నడిచాయని, ప్రస్తుతం తమ నియంత్రణలోకి తీసుకున్నట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చినట్టు పేర్కొన్నది. వీఎన్ఈఎస్ అధ్యక్షుడు డాక్టర్ కేవీకే రావు, ఆయన కుమారుడుకే శ్రీహర్ష శశాంక్, సభ్యుల జోక్యం, బెదిరింపుల కారణంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చినట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది వీఎన్ఈఎస్ సభ్యుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించొద్దని సూచించింది.

నగరంలో రావణ వధకు ఏర్పాట్లు

ఏర్పాట్లను ప్రారంభిస్తున్న అధ్యక్షుడు సురేశ్

ఖిలావరంగల్/పోచమ్మమైదాన్/కాశీబుగ్గ, అక్టోబర్ 11: వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం నిర్వహించనున్న రావణవధకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తూర్పుకోటలో రావణ వధ ఏర్పాట్లను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోగి సురేశ్ శుక్రవారం ప్రారంభించారు. శనివారం సాయంత్రం రావణ వధ ఉంటుందని తెలిపారు. సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు సహకరించిన దాతలను సత్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కందిమల్ల మహేశ్, బోయిని దూడయ్య, బెడద వీరన్న, సంగరబోయిన చందర్, అర్షం రాంబాబు, గన్నారపు రమేశ్, ధర్మరాజు, శ్రీధర్, ఏసిరెడ్డి రమేశ్, బొలుగొడ్డు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ కొత్తవాడ గోపాలస్వామి గుడి తోట మైదానంలో చెరువు వద్ద దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 60 అడుగుల రావణాసుర ప్రతిమతోపాటు మైసూర్ తరహాలో వేడుకలు నిర్వహించేందుకు 20 రకాల ఆధునిక పటాకులను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్యాస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపెల్లి రాజ్‌కుమార్ తెలిపారు.

కాశీబుగ్గ: చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

రావణ వధ ఏర్పాట్లపై మట్టెవాడ సీఐ తుమ్మ గోపి నిర్వాహకులతో చర్చించారు. భద్రకాళి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది ప్రజలు రానున్న నేపథ్యంలో పోలీసు బందోబస్తుపై వివరించారు. కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి పాల్గొన్నారు. వరంగల్ 20వ డివిజన్ కాశీబుగ్గ పద్మనగర్ చిన్నవడ్డేపల్లి

కుర్చీలో దర్జాగా కూర్చున్న కాంగ్రెస్ నాయకురాలు మంతెన సునీత(వృత్తంలో)

కార్పొరేటర్లు నిలబడ్డారు... కాంగ్రెస్ నేతలు దర్జాగా కూర్చున్నారు

ప్రభుత్వ కార్యక్రమంలో నూ కాంగ్రెస్ నేతలదే హవా

కరీమాబాద్, అక్టోబర్ 11: ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించడం, వారిని గౌరవించడం కనీస మర్యాద. కానీ, ఉర్సు రంగలీలా మైదానంలో శుక్రవారం జరిగిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దర్జాగా కుర్చీల్లో కూర్చున్నారు. దీంతో చేసేదేమీలేక పలువురు కార్పొరేటర్లు నిలబడాల్సిన వచ్చింది. సాక్షాత్తు కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోనే ఇలా ఉంటే.. ఇక మిగిలిన కార్యక్రమాల్లో ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలి. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు కాకుండా పార్టీ నాయకులకు కుర్చీలు వేసి కూర్చోబెట్టటడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి చర్యలను నివారించాలని, పునరావృతం కాకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మొదటి స్థానంలో నిలిచిన వరంగల్ పురుషుల జట్టు

హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లాకు మొదటి స్థానం

కాశీబుగ్గ, అక్టోబర్ 11: రంగారెడ్డి జిల్లాలోని తొర్రూరులో 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు శుక్రవారం జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి హ్యాండ్‌బాల్ పురుషులు, మహిళల జట్లు పాల్గొన్నారు. వరంగల్ పురుషుల జట్టు ప్రథమ స్థానం సాధించగా, మహిళల జట్టు తృతీయ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకుడు ఈట్యాల శ్రీనివాస్ తెలిపారు. క్రీడాకారులను తెలంగాణ హ్యాండ్‌బాల్ జనరల్ సెక్రటరీ శ్యామల వపన్, బోర్డు కన్వీనర్ ఇంద్రసేన, కార్యవర్గ సభ్యుడు ఇట్యాల శ్రీనివాస్ అభినందించారు. పైడిపల్లిలో క్రీడాకారులు సంబురాలు చేసుకునారు.

ప్రాణం తీసిన స్థల వివాదం

- ప్రభుత్వం ఇచ్చిన జాగపై అన్నదమ్ముల మధ్య గొడవ
- అన్న ఫిర్యాదుతో తమ్ముడికి జీపీ పెరిగిన వైనం
- చికిత్స పొందుతూ మృతి
- మృతదేహంతో స్టేషన్ ఎదుట నిరసన

మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

ఖిలావరంగల్, అక్టోబర్ 11: అన్నదమ్ముల మధ్య స్థల వివాదం ఒకరి ప్రాణం తీసింది. దీంతో వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ ఎదుట శుక్రవారం మృతదేహంతో బాధితులు నిరసన తెలిపారు. సీఐ వెంకటరత్నం, స్థానికుల కథనం ప్రకారం.. శివనగర్ పాడిమల్లా రెడ్డినగర్‌కు చెందిన పసునూటి రాజు(55) 2008లో నాటి మంత్రి జానారెడ్డి చేతులమీదుగా నివాస స్థలానికి సంబంధించిన పట్టా పొందాడు. అయితే, ఆ స్థలం తనదంటూ అతడి సోదరుడు సాంబయ్య ఐదు రోజుల క్రితం మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రాజును ఎస్సై సురేశ్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టాడు. స్థల వివాదం కోర్టులో ఉందని చెప్పడంతో బయట మాట్లాడుకోవాలని ఎస్సై సూచించాడు. దీంతో రాజు బీపీ పెరిగి స్టేషన్ ఆవరణలో కిందపడిపోవడంతో కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దీంతో ఆగ్రహం వ్యక్తి చేసిన మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో మిల్స్‌కాలనీ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. మృతికి కారకుడైన సాంబయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్, సీఐ వెంకటరత్నం స్టేషన్‌కు చేరుకొని బాధితులతో మాట్లాడి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సాంబయ్యపై కేసు నమోదు చేసి, మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

రంగుమారిన బల్దియా వాటర్

ప్రజల ఆందోళన

అపరిశుభ్రంగా ఉన్న తాగునీరు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 11: నల్లాల ద్వారా నగర ప్రజలకు సరఫరా చేసే తాగునీరు రంగు మారడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీజన్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు అపరిశుభ్రంగా ఉన్న నీళ్లను చూసి భయాందోళనకు గురవుతున్నారు. నల్లాల ద్వారా వస్తున్న తాగునీరు స్వచ్ఛతను కోల్పోయి మురికి వాసన వస్తోందని వాపోతున్నారు. దీంతో ప్రజలకు సమాధానం చెప్పలేక కార్పొరేటర్లు మాట్లాడలేకపోతున్నామని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని దేశాయిపేటవాసులు చెబుతున్నారు. నేరుగా దేశాయిపేట రోడ్డులోని ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మేయర్ గుండు సుధారాణి దేశాయిపేట ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించారు. ఫిల్టర్ బెడ్‌లో సరిగా విద్యుత్ సరఫరా లేకపోవడం, కొన్ని పాతకాలం నాటి ఫిల్టర్ మిషన్లు సరిగా ఫిల్టర్ చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఎల్‌బీనగర్‌లోని వీవర్స్‌కాలనీ, కట్టకింది ఏరియాలో మూడు రోజుల నుంచి నల్లా నీరు సరఫరా కావడం లేదు. దసరా పండుగ రోజు కూడా ఏం చేయాలో అర్థం కావడం లేదని కార్పొరేటర్‌కు తలలు పట్టుకుంటున్నారు.

శృంగేరి శంకరమఠంలో చండీహోమం

పోచమ్మమైదాన్, అక్టోబర్ 11: శారదా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా వరంగల్ శ్రీనివాసకాలనీలోని శృంగేరి శంకరమఠంలో శుక్రవారం మహార్నవమి సందర్భంగా విశేష పూజలు, పూర్ణాహుతి, చండీహోమాన్ని ప్రధాన అర్చకుడు సంగమేశ్వరజోషి వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతితోపాటు అన్న ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం శారదా అమ్మవారిని శ్రీనివాసకాలనీ పురవీధుల్లో పల్లకిసేవ నిర్వహించారు. అలాగే, కొత్తవాడలోని శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అర్చకుడు కిరణ్‌శర్మ తెలిపారు.

చండీహోమం నిర్వహిస్తున్న అర్చకుడు

THE BEST FAMILY ENTERTAINER
నేడే చూడండి
దసరా శుభాకాంక్షలు
మా నాన్న SUPERHERO
సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 6.30PM ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ వెంకటరమణపద్మావతి - కొచిగూడ
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆల్టిమాల్ - మాదాపూర్
PVR నెక్సెస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ -గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్వవ్లెక్స్ మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మోలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
మిరజ్ పివిఆర్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ పివిఆర్ - వడివిఎల్
మిరజ్ పివిఆర్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీగరిమ - మియాపూర్
పినీ స్క్వేర్ - ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
ఏఎఐ ఎ/సి - అమీర్‌పేట్
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఏఎఐ ఎ/సి - అమీర్‌పేట్
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
జెపి ఎ/సి - చందానగర్
లక్ష్మీకళ - మూసాపేట్
ఎం.జె.ఆర్ - నారపల్లి
షా కాంప్లెక్స్ - చింతల్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
జిపిఆర్ - కూకట్‌పల్లి
పివిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
సిఎన్ గెలాక్సీ - ఖమ్మం
ఆర్ఆర్ శ్రీనివాస- కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
ప్రతిమా ఎ/సి - కరీంనగర్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ
రుక్మిణి - సంగారెడ్డి
వెంకటేశ్వర - వనపర్తి
శ్రీనివాస-జగిత్యాల
దర్శన్-కామారెడ్డి
విష్ణురామ్-కోదాడ
పిట్రోస్-మిర్యాలగూడ
పివిఆర్ వేణు-నిజామాబాద్
ఏషియన్ ఉషాప్రసాద్ - ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ జీవన్ రెడ్డి-ఆర్మూర్
ఎవిడి కాంప్లెక్స్ ఎ/సి - మహబూబ్‌నగర్
ఏషియన్ తిరుమల-సూర్యాపేట
వెంకటేశ్వర-గద్వాల్
జెమిని - మంచిర్యాల
మీరజ్ సినీమాస్-రాయ్‌చూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP
BLOCK BUSTER HIT..
నేడే చూడండి
దసరా శుభాకాంక్షలు
భగీరా
DHRUVA SARJA
KANNADA - TELUGU - TAMIL - HINDI - MALAYALAM - BENGALI
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విమల్ - బాలానగర్ 8.15AM (64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond)
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,9.30 రామకృష్ణ 70 - అబిడ్స్ 2.30,9.15 తాక్కూరి - ఇ.ఎస్.ఐ.ఎల్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనిఆల్టిమాల్ - మాదాపూర్
PVR నెక్సెస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ -గచ్చిబౌలి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్వవ్లెక్స్ మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్ - మోలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ
మిరజ్ పివిఆర్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ పివిఆర్ - వడివిఎల్
మిరజ్ పివిఆర్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మీగరిమ - మియాపూర్
పినీ స్క్వేర్ - ఉప్పల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
ఏఎఐ ఎ/సి - అమీర్‌పేట్
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి
పినీఫ్లానెట్ ఎ/సి - కొంపల్లి
ఎంక్యూబ్ - అత్తాపూర్
జేపీమూర్ - ఆర్.సీపురం
భవగంగ - దిల్‌సుఖ్‌నగర్
రాఖిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
లక్ష్మీకళ - మూసాపేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
షా కాంప్లెక్స్ - చింతల్
కపర్ద పివిఆర్ - నల్లగండ్ల
జిపిఆర్ - కూకట్‌పల్లి
వరంగల్ జిల్లా
వెంకట్రామ - వరంగల్
పివిఆర్ఎస్2 పివిఆర్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
శాంతి 70 ఎ/సి - మల్కాపేట
మోహన్ ఎ/సి - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
ఖమ్మం జిల్లా
కెపిఎస్ - ఖమ్మం
ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
పరమేశ్వరి - కొత్తగూడెం
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర - కరీంనగర్
అర్ఆర్ శ్రీనివాస-కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
చంద్ర ఎ/సి - ధర్మపురి
నిజామాబాద్ జిల్లా
దేవి 70 - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్-నిజామాబాద్
పివిఆర్ జీవన్‌రెడ్డి-ఆర్మూర్
దర్శన్ 70 ఎం-కామారెడ్డి
వెంకటేశ్వర-బాన్స్‌వాడ
పరమేశ్వరి - బిచుకుంద్
మహబూబ్‌నగర్ జిల్లా
శ్రీకృష్ణ-మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - వనపర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
వెంకటేశ్వర - గద్వాల్
నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - నల్గొండ
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్‌తిరుమల-సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి -హుజూర్‌నగర్
అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
యస్ఎంపి